విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 01, సెప్టెంబర్ 2025

ఆ మలుపులు ప్రమాదాలకు నెలవులు

పరిశ్రమల రాకతో మరింతగా పెరిగిన వాహనాల రద్దీ
మలుపుల వద్ద పెరిగిన రోడ్డు ప్రమాదాలు
తొమ్మిదేళ్లుగా ఊరిస్తున్న 544డీ జాతీయరహదారి
రద్దీకి అనుగుణంగా జరగని విస్తరణ పనులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: వాహనాల రద్దీకి అనుగుణంగా రహదారి విస్తరణ పనులు జరగకపోవడం, మరోవైపు పలుచోట్ల రహదారిపై ఉన్న మలుపులు ప్రమాదాల నెలవులుగా మారిపోవడంతో వాహనదారులు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. అనంతపురం జిల్లా సరిహద్దు నుండి బెలుం గ్రామం మండల సరిహద్దు వరకు అనేక మలుపులతో ఉండి నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటుడడంతో ఆందోళనలు చెందుతున్నారు. కొలిమిగుండ్ల మండలమే భూ నైసర్గిక స్వరూపం చాలా భిన్నంగా ఉంటుంది. కొండలు కోనలు లోతట్టు మలుపులతో ప్రమాద భరితంగా ఉంటుంది. ఏమాత్రం వాహనదారులు ఏమరపాటుగా ఉన్నా ప్రమాదాలకు స్వాగతం చెప్పాల్సిందే. భారీ సిమెంట్ పరిశ్రమల రాకతో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. దీనికి తోడు మండల వ్యాప్తంగా నాపరాతి గనులు ఉండడంతో రాళ్లను తరలించే ట్రాక్టర్లు లారీలు నిత్యం రాకపోకలు సాగిస్తుండడంతో రద్దీ పెరిగింది. తొమ్మిదేళ్ల కిందటనే ఈ రహదారిని అనంతపురం గుంటూరు 544డి జాతీయ రహదారిలో ప్రకటించిన ఒక అడుగు ముందుకు నాలుగడుగులు వెనక్కిలాగా మారింది.

అనంతపురం నుండి తాడపత్రి మీదుగా బుగ్గ వరకు (నంద్యాల జిల్లా సరిహద్దు వరకు) 15 ఏళ్ల కిందటే రాష్ట్ర రహదారిలో భాగంగా నాలుగు వరుసల రహదారి ఉన్నప్పటికీ, నాలుగేళ్ల కిందట 544డీ జాతీయ రహదారిలో భాగంగా మరోసారి అదే రహదారిని విస్తరణ పనులు చేపట్టి పూర్తి చేయడంతో త్వరలోనే వినియోగంలోకి రానున్నది. కానీ బుగ్గ నుండి కొలిమిగుండ్ల, అవుకు బనగానపల్లి, మీదుగా నంద్యాలకు రహదారి విస్తరణ పనులు దశాబ్దాలుగా నోచుకోకపోవడంతో ఒకే వరుస రహదారికి ఎక్కువ, రెండు వరుసల రహదారికి తక్కువ లాగా ఉంది. పాలకుల నిర్లక్ష్యంతో రహదారి పరిస్థితిలో మలుపులతో కూడిన రహదారులపై ప్రయాణించాలంటేనే వాహనదారులు భయాందోళన చెందుతున్నారు.

జిల్లా సరిహద్దు నుండి బెలుం గ్రామ సరిహద్దు వరకు ఉన్న 20 కిలోమీటర్లలో 35 మలుపులు ఉన్నాయంటేనే రహదారి ఎంత ప్రమాదకరంగా ఉన్నదో గమనించవచ్చు. బుగ్గ నుండి నంద్యాల వరకు నాలుగు వరుసల రహదారి త్వరలోనే నిర్మిస్తారని పత్రికల్లో వార్తలు వస్తున్నా ఎప్పటికీ పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి. ఈ రహదారిపై నిత్యం అనంతపురం, తాడపత్రి నుండి కొలిమిగుండ్ల, బనగానపల్లి, నంద్యాల మీదుగా గుంటూరు విజయవాడ అన్ని వేళలో బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. మలుపులు ప్రమాదాలకు పిలుపులుగా ఉన్న రహదారుల వద్ద విస్తరణ పనులు చేపట్టి వాహనదారులకు ప్రజలకు ఊరట కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

డీజే సౌండ్‌తో కుప్పకూలిన మట్టిమిద్దె

- తృటిలో తప్పిన ప్రమాదం
- వెంటనే స్పందించిన స్థానికులు
- సురక్షితంగా బయటపడ్డ వృద్ధ దంపతులు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కేరింతలు, డ్యాన్సులు, డీజే సౌండ్‌లతో వినాయక నిమజ్జనాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. డీజేలకు పోలీసులు అనుమతి లేదంటున్నా వినకుండా అత్యధిక డీజే సౌండ్‌లు వాడుతున్నారు. ఈ క్రమంలో పట్టణంలోని సంత మార్కెట్ పక్కన వినాయకున్ని నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేసిన డీజే సౌండ్‌తో బొగ్గరపు లక్ష్మయ్య మట్టి మిద్దె ఉన్నపాటున కుప్ప కూలింది. ఈ ఘటనలో శిథిలాల కింద లక్ష్మయ్య, ఆయన భార్య రత్నమ్మలు చిక్కుకున్నారు. వీరిని స్థానికులు అతికష్టం మీద వెను వెంటనే కాపాడగలిగారు. పురాతన మట్టి మిద్దె కావడం, ఇటీవల వర్షాలతో తడిసి పోవడంతో పాటు డీజే అధిక సౌండ్‌కు మట్టి మిద్దే కుప్పకూలీ నట్లు స్థానిక ప్రజలు మాట్లాడుతున్నారు. నలు గురు కూతుళ్ల వివాహాలు చేసుకుని పోవడంతో వృద్ధ దంపతులు మాత్రమే మిద్దేలో జీవిస్తున్నారు. వృద్ధ దంపతులు ఇళ్ల నిర్మించుకోవడానికి ప్రభుత్వం సహాయం చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ఘనంగా దత్తనగర్ వరసిద్ధి వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర - డోన్ : మండలలోని ఉడుములపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని దత్తనగర్ కాలనీలో గత అయిదు రోజుల నుంచి పూజలు అందుకున్న వరసిద్ధి వినాయకుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గత అయిదు రోజు నుండీ కాలనీ వాసులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. యువకులు, పిల్లలకు ఈ సందర్భంగా ఆటలపోటీలు, పాటల పోటీలు, సంప్రదాయ నృత్యాలు, ఉట్టి కొట్టి కార్యక్రమాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు.

వేలములో లడ్డును దక్కించుకున్న మహిళలు: గత ఐదు రోజుల నుంచి పూజలు అందుకున్న గణనాదుని వద్ద ఉంచిన లడ్డు వేలము నిర్వహించారు. మగవారితో పాటు మహిళలు ఉత్సహంగా హెూరా హెూరీగా వేలం పాటలో పాల్గొని 20,600 లడ్డును దక్కించుకున్నారు. లడ్డు దక్కించుకున్న మహిళలకు పాత్రికేయుడు శ్రీనివాస్ గౌడ్, బొంతిరాల సర్పంచ్ రవిమోహన్, ఉడుములపాడు మాజీ సర్పంచ్ ఆదినారాయణలు సన్మానించారు. గత ఐదు రోజులు కార్యక్ర మాల్లో లోటు లేయకుండా నిర్వహించిన నిర్వాహకులు జాలాపురం, మల్లికార్జున, నగరి నాగరాజు, మహేష్, తిరుమలేష్, శేఖర్, నగరి బలరాముడు, కాశీ, వీరేశ్, హెూటల్ వీరేశ్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల వైసీపీ కన్వీనర్ కుమార్‌రెడ్డి తల్లి భాగ్యమ్మ (89) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల భిజేంద్రారెడ్డి ఆదివారం పట్టణానికి చేరుకొని మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిని పరామర్శించి, వారికి తమ ప్రగాడ సంతాపం తెలియజేసారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఉపసర్పంచ్ సోహెల్, చక్రం షబ్బీర్, గణేష్‌రెడ్డి, వెంకటరమణ, సుధాకర్‌రెడ్డి, శేషురమేష్, గేట్లమాబు, సర్పంచ్ గోవిందయ్య, ఖాదర్ బాష, షబ్బీర్, ఫ్రూట్స్ షేక్షా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - నందికొట్కూరు: ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కర్నూల్ లోని మాధవి నగర్ లో వారి స్వగృహం నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాణ్యం నియోజవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు, నందికొట్కూరు నియోజవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నందికొట్కూరు సోషల్ మీడియా ఇన్చార్జ్ బిజ్జారావు ప్రవీణ్ కుమార్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ రాయలసీమ రాజకీయాలపై తనదైన ముద్ర వేసిన ప్రజానేత అని, ఫ్యాక్షన్ గడ్డపై అభివృద్ధిని పరుగులు పెట్టించిన ప్రగతి ప్రదాత నందికొట్కూరు, పాణ్యం ప్రజల భాగ్య విధాత,భావి తరాలకు స్ఫూర్తి ప్రదాత, రాయలసీమ టైగర్, గౌరు వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజవర్గ ఎస్సీ సెల్ నాయకులు నిమ్మకాయల మోహన్, నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, ఖాతా రామేశ్ రెడ్డి, పలుచని మహేష్ రెడ్డి, కళాకర్, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తితో మహిళల ఆర్థిక అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్: పట్టణంలోని ఆర్ఆర్ కన్వెన్షనల్ హాల్ నందు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన స్త్రీ శక్తి నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గంలో గల 419 పొదుపు సంఘాలకు రూ. 52.28 కోట్ల రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ స్త్రీ మూర్తుల వలనే కుటుంబం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అభివృద్ధికి పట్టం కట్టాలంటే అది నారీమణులతోనే అవుతుందని, కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందన్నారు.

టీడీపీ మహిళా కార్యకర్త మృతి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన టిడిపి మహిళ కార్యకర్త పసుపుల రత్నమ్మ 36 సంవత్సరాలు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. పసుపుల రత్నమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఆదివారం తరిగోపుల గ్రామానికి చేరుకొని పసుపుల రత్నమ్మ పార్థేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పిల్లలను ఓదార్చారు. ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే వెంట టీడీపీ సీనియర్ నాయకులు తర్తూరు దేవస్థాన ఆలయ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వర్ రెడ్డి, లక్ష్మన్న తదితరులు ఉన్నారు.

సీమ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న చంద్రబాబు

విశాలాంధ్ర - నంద్యాల : పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమకు రాయలసీమ ప్రాంతానికి కరువు దూరం చేయవచ్చునని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పదే పదే ప్రకటించడం రాయల సీమ ప్రజలను మరోసారి మోసం చేస్తూ మభ్య పెట్టడమే నని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులతో కూడిన ఆలోచన పరుల వేదిక ఆధ్వర్యంలో పోలవరం - బనక చర్ల ప్రాజెక్టు నిర్మాణం కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసమేనని, ప్రతి రోజు 10 వేల క్యూసెక్కులు మొత్తం లక్ష క్యూసెక్కుల నీరు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి విడుదల చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రకటన పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవాస్తవమని తేల్చి రాయల సీమకు మేలు జరగాలంటే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పాజెక్ట్ లకు తక్కువ వ్యయంతో నేడు నిర్మాణంలో ఉన్న పోతి రెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి, మల్యాల, ముచ్చుమర్రి నుండి తెలుగు గంగ, ఎస్ఆర్బిసి, కేసి కెనాల్ ఆయకట్టుకు పూర్తి నీరు అందించడం హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులను పూర్తి చేయడం,నూతనంగా వేదవతి ప్రాజెక్టు, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపట్టి రాయలసీమలో నిర్దేశించిన ఆయకట్టుకు త్రాగునీరు అందించడమే కాకుండా శాశ్వతంగా త్రాగునీటి సమస్య కూడా పరిష్కారం అవుతుంది పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుండి బనకచర్ల మీదుగా దిగువకు నేటి విడుదల చేయడానికి అవసరమైన నీటి సామర్థ్యంతో నేటికి గేట్లు సక్రమంగా లేకపోవడంతో ఏనాడు 30 వేల చెక్కుల నీరు విడుదల చేయలేని దుస్థితిలో ఉంది. ఎస్కేప్ ఛానల్ ద్వారా దిగువకు నీటి వదలతో వృథాగా సముద్రం పాలవుతున్నాయి. వీటిని పరిపూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించకుండా ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారంలేని 82 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టును కేవలం కార్పొరేట్ ప్రైవేట్ కార్పొరేట్ కాంట్రాక్టర్లు లాభాల కోసమే తప్ప మరొకటి కాదు.ప్రతిఏటా వృథాగా కృష్ణా నది జలాలను రాయలసీమ ప్రాంతానికి మళ్ళించి శాశ్వత కరువు నివారణకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేయడం లేదు.సిపిఐ కూడా ఇదే చెప్పింది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం నేటికి అంగీకరించలేని పోలవరం బనకచర్ల ప్రాజెక్టును ప్రచారం చేస్తూ రాయలసీమ ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని, ప్రాజెక్టులు కాంట్రాక్టర్ల కోసం కాకుండా ప్రజల కోసం నిర్మించాలని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులన్నీ కూడా పూర్తి చేయడం, కాలువల నిర్మాణాన్ని పూర్తిచేసి నిర్దేశించిన ఆయకట్టుకు, చెరువులను నింపి సాగునీరు, త్రాగు నీరు అందించేందుకు కృషి చేయాలని ఎన్‌డిఏ కూటమికి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

విశాలాంధ్ర - వెలుగోడు: పట్టణంలో గణేష్ నిమజ్జనం రోజు చిన్న సమస్య ఏర్పడి, ప్రస్తుతం ప్రశాంతంగా ఉందని, ఎవరైనా రెచ్చగొట్టే వాక్యాలు సోషల్ మీడియా లో చేసిన, అసత్య ప్రచారాలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రెండు మతాల మధ్య వచ్చిన చిన్న వివాదాన్ని కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ సమస్య ను సామరస్యంగా పరిష్కరించి ఏ మతాన్ని కించపరచకుండా, అగౌరపరచకుండా, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా నిమజ్జనం జరిగేలా చూశారన్నారు. కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా లేనిపోని అపోహలు సృష్టించి, సమస్యలు వచ్చే విదంగా ప్రయత్నాలు చేస్తున్నారని, అట్లా ఎవరైనా చేస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

గంగమ్మ ఒడికి గణనాథులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల చిన్న చెరువుకట్ట వద్ద వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు ప్రారంభించారు. మొదటి వినాయకునికి పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, తాసిల్దార్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, గణేష్ మహెూత్సవ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, వైద్యం నాగేంద్ర, నెరవాటి అమర్నాథ్, చలంబాబు, కౌన్సిలర్ శ్యాంసుందర్ లాల్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వినాయక ఘాట్ వద్ద ప్రముఖులు పూజలు నిర్వహించి మొదటి వినాయకున్ని నిమజ్జనం చేశారు.

గురురాజ పాఠశాల ఆధ్వర్యంలో.. గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్, గురురాజ స్కూల్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేష్ మహారాజ్ నిమజ్జనం సాగింది. వందలాదిమంది భక్తుల నడుమ గణేష్ మహారాజ్ నిమజ్జన మహెూత్సవాన్ని గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ చైర్మన్ దస్తగిరిరెడ్డి, కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, గురురాజా విద్యాసంస్థ డైరెక్టర్ షేక్షావలి రెడ్డిలు ప్రారంభించారు. విఘ్నాధిపతికి చేద్దాం వందనం, విజయవంతంగా గణేష్ మహారాజ్ శోభాయాత్రకు సహకరిద్దాం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గణేష్ భక్తులు చిన్నారులు కుటుంబ సభ్యులతో కలిసి బ్యాంకింగ్ కోచింగ్ యువతి యువకులు డ్రమ్స్ నడుమ ఆనందంతో కలిసిమెలిసి డాన్స్‌లు వేశారు. కుల మతాలకు అతీతంగా గణేష్ నిమజ్జనం వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా గురురాజ విద్యా సంస్థల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సిబ్బంది రాఘవరెడ్డి, సాయిశ్రీధర్, స్కూల్ కోఆర్డినేటర్‌లు వీరయ్య, మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు పుల్లయ్య, సందీప్, శశికుమార్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలో బుధవారం నాడు కొలువుదీరిన గణేశుడు భక్తులతో ప్రత్యేక పూజలు పొంది ఐదో రోజుల అనంతరం ఆదివారం నాడు కైపచెరువు నందు గల వినాయకుని ఘాటు వద్ద నిమజ్జనలు చేయడంతో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. బనగానపల్లె పట్టణంలో 58 మండపాలనందు 58 మట్టి విగ్రహాలు నెలకొల్పాడం ద్వారా నంద్యాల జిల్లాలోనే కాక రాష్ట్రంలోనే ప్రత్యేకత చాటుకుంది. ముందుగా వినాయకుని మండపాలనందు వినాయకుడి విగ్రహాలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కైప చెరువు నందు వినాయకుని ఘాటు వద్ద మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని పర్యవేక్షించారు. ముందుగా పట్టణమంతా కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు టంగుటూరి సీనయ్య, మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, నాగరాజు, కోడి నాగేష్, నాగేంద్ర, భాస్కర్ రెడ్డి కమిటీ సభ్యులు గణేష్ మండపాలు నందు కలియ తిరిగారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ మంజునాథ్ రెడ్డి, నంద్యాల సీఐ గౌతమి, పట్టణ ఎస్సైలు దుగ్గిరెడ్డి, కల్పన, నందివర్గం ఎస్ఐ వెంకట సుబ్బయ్య పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలో వినాయక నిమజ్జనం వేడుకలు ఆదివారం అత్యంత భక్తి, శ్రద్ధలతో సాగాయి. పట్టణంలోని 24 మండపాల్లో కొలువు దీరిన వినాయకులను మేళతాళాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు.

చాగలమర్రికి సమీపంలోని కడప జిల్లా ఇడమడక వద్ద గల కేసీ కెనాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసారు. నిమజ్జనం వద్ద ఎలాంటీ అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ఆళ్ళగడ్డ డిఎస్పి ప్రమోద్, మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో రూరల్ సిఐ మురళిదర్‌రెడ్డి, ఎస్ఐలు సురేష్, రామిరెడ్డి, వరప్రసాద్, వినోద్‌కుమార్‌లు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

పట్టణంలోని సమస్యలపై కౌన్సిలర్లు గళం విప్పాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పట్టణంలోని 42 వార్డులలో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు లేవనెత్తి పరిష్కార మార్గంపై పోరాడాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ ఓ ప్రకటనలో కోరారు. పట్టణంలో వీధి కుక్కలు, పిచ్చి కుక్కల వల్ల ప్రజలు భయ భ్రాంతులకు గురి అవుతున్నారని, నందమూరి నగర్ వైయస్సార్ నగర్ లో సీసీ రోడ్లు లేక డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొన్నిచోట్ల ఒకవైపు కాలువలు నిర్మించి మరోవైపు నిర్మించకపోవడం వలన చిన్నపాటి వర్షానికి మోకాల్ల లోతు నీళ్లు నిలబడుతున్నాయని, నీళ్లు నిలువ ఉండడంతో దోమలు, విషపురుగులు సంచరిస్తున్నాయని అన్నారు. ఎస్సార్బీసీ కాలనీలో నిర్మించిన 3 వేల టిడ్కో గృహాలలో కేవలం 150 కుటుంబాలు ఉంటున్నాయని, అక్కడ మౌలిక వసతులు లేక రెండు రోజులకు ఒకసారి నీరు వదులుతూ అది అప్పుడప్పుడు పైపులు లీకేజీలతో కలుషితమైన నీరు వస్తూ అనేక ఇబ్బందులు పడుతూన్నరన్నారు. పట్టణంలో మురికి కాలువలలో పూడికలు తీయకపోవడంతో దోమలు వృద్ధి చెందుతాయని, పట్టణంలో రహదారులలో వర్షాలు పడితే మోకాళ్ళ లోతు నీళ్లలో వాహనదారులు పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సమస్యలపై మున్సిపల్ కౌన్సిలర్లు సమావేశంలో లేవనెత్తి పరిష్కార మార్గం కోసం పోరాటం చేయాలనీ కోరారు. ప్రజలు వారి వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తారని ఓట్లు వేసి కౌన్సిలర్లను గెలిపించి మున్సిపాలిటీకి పంపితే అక్కడ మా సమస్యలు ఏమి పరిష్కారం కాలేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలం కావడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వార్డుల్లో నెలకొన్న సమస్యలను తీసుకొని అక్కడి వారిని చైతన్యపరిచి మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

నంద్యాల మీదుగా తిరుపతికి వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా తిరుపతి పుణ్యక్షేత్రానికి తెలంగాణ రాష్ట్రం చర్లపల్లి నుంచి తిరుపతి, మళ్ళీ తిరుపతి నుండి చర్లపల్లికి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు సెప్టెంబర్ 9న ప్రారంభమౌతుందని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు చర్లపల్లి, తిరుపతి, చర్లపల్లి స్పెషల్ ఎక్స్ప్రెస్ సెప్టెంబర్ నెల 9 నుండి నవంబర్ 25 వరకు రైలు నెంబర్ 07013 ప్రతి మంగళవారం చర్లపల్లిలో రాత్రి 9:10 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు బుధవారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి కోవెలకంట్ల మీదుగా వెళుతుందని, రైలు నెంబర్ 07014 మళ్ళీ తిరుపతిలో ప్రతి బుధవారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 10:25 గంటలకు చేరుకొని చర్లపల్లికి బయలదేరి గురువారం ఉదయం 8:00 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలో మొత్తం 12 ట్రిప్పులు ఈ ప్రత్యేక వారాంతపు రైళ్లు తిరుగుతాయని, ప్రయాణికులు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నలుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని మతనంతపురం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్ బాబు ఆదివారం తెలిపారు. గత నెల 29వ తేదీన అదే గ్రామానికి చెందిన సందే గణేష్‌పై అదే గ్రామానికి చెందిన నగరి రమేష్, రాకేష్, శ్రీనాథ్, చిన్న కంబగిరి రాముడులు కట్టెలు రాళ్లతో దాడి చేసి గాయ పరిచారన్నారు. పాత కక్షలను మనసులో పెట్టుకొని గణేష్‌పై వారు దాడి చేశారన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - పాముల పాడు : మండలంలోని కృష్ణ రావు పేట నుండి మిట్ట కందల వరకు కోట్ల రూపాయల తో వేసిన బీటీ రోడ్డు వేసి, సంవత్సరం గడవకముందే శిథిలావస్థకు చేరుకుందని కాంట్రాక్టర్ నాణ్యతలేని రోడ్డు వేసి కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలతో దండుకున్నాడని, తక్షణమే క్వాలిటి కంట్రోల్ దాడులు నిర్వహించి కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కాంట్రాక్టును రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు మండల కార్యదర్శి సుధాకర్‌లు ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గత వైసిపి హాయంలో కృష్ణరావుపేట నుండి మిట్ట కందాల వరకు కోట్ల రూపాయలకు టెండర్ వేసిన కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా ఒక్క నెలలోనే తొమ్మిది కిలోమీటర్లు రోడ్డు వేశాడని నాణ్యతలేని రోడ్లపై అప్పుడే కాంట్రాక్టర్ ను సీపీఐ గా ప్రశ్నించడం జరిగిందని, ఇప్పుడు ఆ రోడ్డు పనికిరాని రోడ్డుగా మారిందని ప్రభుత్వ నిధులు వృధా అయ్యాయని, ఇలాంటి కాంట్రాక్టర్ల వల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదన్నారు. ఇప్పుడు ఆ రోడ్డుపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రశ్నిస్తే నేషనల్ హైవే కాంట్రాక్టర్ పేరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నాడని క్వాలిటి కంట్రోల్ అధికారులు నిద్రపోతున్నారా అని వారు ప్రశ్నించారు. తక్షణమే కోట్ల రూపాయలు నిధులు వృధా చేసిన కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదుచేసి తన కాంట్రాక్ట్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అవసరమైతే లోక యుక్తల ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నో ప్రమాదాలకు నిలయంగా గుంతలమయంతో వర్షపు నీరు నిలిచి బురదమయంతో ఈ రోడ్డు మారిందనీ వంట పొలాలకు పైపులైన్లు కూడా రోడ్డుకి ఇరువైపులా వేయకపోవడంతో పంటలు వర్షంతో దెబ్బతిన్నాయని వారన్నారు. పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే పరిశీలించి, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆర్ అండ్ బీ మినిస్టర్‌కు అధికారులపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

టపాసు పేలి యువకుడికి గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి: వినాయకుడి నిమజ్జనానికి ఆదివారం ఊరేగింపుగా వెళ్తున్న సమయంలో టపాసుల పేలి ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని నగళ్ళపాడు గ్రామానికి చెందిన హరి గణేష్ నిమజ్జన ఊరేగింపు సందర్భంగా టపాసు పేలకపోవడంతో అది పేలదని భావించి జేబులో పెట్టుకున్నారు. అది వెంటనే పేలడంతో తొడకు, కాలుకు గాయాలయ్యాయి. గాయపడిన హరిని వెంటనే స్థానికులు కేరళ వైద్యశాలకు తరలించారు.

గోడ విషయంలో ఘర్షణ, నలుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర - రుద్రవరం: ఇంటి గోడను ఏర్పాటు చేసుకునే విషయంలో జరిగిన ఘర్షణలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం ఆయన వివరాల మండలంలోని తువ్వపల్లి గ్రామానికి చెందిన నాగలచ్చమ్మ, ఆమె భర్త నరసింహులును అదే గ్రామానికి చెందిన పెద్దయ్య, శివ, సురేష్, అంకాలమ్మలు గోడ పెట్టుకొనే విషయంలో దాడి చేసి రక్త గాయాలు చేసి, చంపుతామని బెదిరించారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిసినట్లు ఎస్సై తెలిపారు.

తహసీల్దారు సేవలు మరువ లేనివి : ఆర్డీవో



విశాలాంధ్ర - రుద్రవరం: మండల తహసీల్దారుగా విధులు నిర్వహిస్తూ ఆదివారం పదవీ విరమణ పొందిన మల్లికార్జున రావు సేవలు మరవలేనివని రెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వనాథ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో స్థానిక తహసిల్దారు మల్లికార్జునరావు పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అధికారులు మాట్లాడుతూ మల్లికార్జున రావు రుద్రవరం మండలంలో ఆర్ఐగా, డిప్యూటీ తహసీల్దార్‌గా, తహసీల్దారుగా విధులు నిర్వహించి ఇక్కడి ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నారన్నారు. ఎస్సై మహమ్మద్ రఫీ, మండల టిడిపి కన్వీనర్ ఎల్వీ రంగనాయకులు, మాజీ సర్పంచ్ పోలా గురుమూర్తి, మండల టీడీపీ కార్యదర్శి చంద్రశేఖర్, మండల టిడిపి కోశాధికారి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 01, సెప్టెంబర్ 2025

మార్క్ ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: మార్క్ ఫెడ్ ద్వారా క్వింటాల్ రూ.1200లకు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లిని కొనుగోలు చేస్తుందని, అందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఆదివారం మార్కెటింగ్, హార్టికల్చర్, మార్క్ ఫెడ్, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ తదితరులతో ఉల్లి కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం నుండి మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ యార్డ్‌లో ఉల్లి కొనుగోలు ప్రారంభించాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉల్లి నిల్వలు ఎంత ఉన్నాయి, సోమ, మంగళ వారానికి ఎంత రావచ్చు, అని కలెక్టర్ మార్కెట్ యార్డ్ సెక్రెటరీ ఆరా తీశారు, ఆదివారం 110 క్వింటాల్ లు మాత్రమే ఉందని, దీనిని రైతులు గ్రేడింగ్ చేసుకుంటు న్నారని, సోమవారం 1200 నుండి 1500 క్వింటాల్‌ల వరకు మార్కెట్ యార్డ్‌కు ఉల్లి రావచ్చని మార్కెట్ యార్డ్ సెక్రెటరీ కలెక్టర్‌కి వివరించారు. ఆదివారం ఉన్న ఉల్లి నిల్వ లను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్క్ ఫెడ్, మార్కెట్ యార్డ్ సెక్రెటరీలను ఆదేశించారు. రైతు బజార్ లకు తరలించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ లో డ్యామేజ్ అయిన ఉల్లి వెరైటీ ఎంత ఉందని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆరా తీశారు, ప్రస్తుతం వర్షాలు రాకపోతే డ్యామేజ్ ఏమి ఉండదని, మంచి నాణ్యత ఉంటుందని ఉద్యాన శాఖ అధికారి కలెక్టర్‌కు వివరించారు. ఉల్లిని డ్రై చేసుకున్న తర్వాతే మార్కెట్ యార్డ్‌కు తరలించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. కర్నూలు మార్కెట్ యార్డ్ మాత్రమే కాకుండా పత్తికొండ, ఆదోని, ఎమ్మిగ నూరు, కోసిగి ఏఎంసిలలో ఉల్లి ఆరబెట్టే విధంగా రైతులకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రెవెన్యూ, హార్టికల్చర్, మార్క్ ఫెడ్, మార్కెట్ యార్డ్ సెక్రెట రీలతో టీంలు ఏర్పాటు చేసి ఉల్లి కొనుగోలు ప్రక్రియ సక్ర మంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధి కారు లను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజ నేయులు, మార్క్ ఫెడ్ డీఎం రాజు, మార్కెటింగ్ ఏడి నారా యణ మూర్తి, కర్నూలు మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పవర్ గ్రిడ్ కంపెనీకి కూటమి ప్రభుత్వం, అధికారులు బినామీనా..

- గ్రామ సభలు పెట్టకుండా భూముల ఇస్తారా
- నష్టపోయిన రైతులకు అండంగా : సీపీఐ నేతలు

విశాలాంధ్ర -ఆలూరు: 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కంపెనీలకు కేటాయించాలంటే గ్రామసభలు నిర్వహించాలి. రైతుల అభిప్రాయాలు తీసుకుని వారి అనుమతితో భూములను కేటాయించాలని, కానీ కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా రైతుల భూములు, గ్రామాలను పవర్ గ్రిడ్ కంపెనీకి కేటాయించడం చట్ట విరుద్ధమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ రామచంద్రయ్య అన్నారు. ఆదివారం ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో పొలాలు పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్డీఓ భరత్ నాయక్, తహసీల్దార్ శోభ సువర్ణమ్మ మన్నేకుర్తి గ్రామానికి వారం ముందు వెళ్లనున్నారన్నారు. రైతులు, ప్రజల నుంచి వచ్చిన తీవ్ర నిరసనతో ఇప్పుడు ప్రభుత్వం గ్రామాల్లో రైతుల అభిప్రాయసేకరణ చేపట్టేందుకు సిద్ధపడిందన్నారు. గతంలోను జిల్లాలోని ఇలా అనేక గ్రామాల్లో కంపెనీలకు వందలాది ఎకరాలు కట్టపెట్టారని, ఏళ్లు గడుస్తున్నా ఎలాంటి పరిశ్రమలు రాలేదని ఆరోపించారు. భూ కబ్జాదారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని ఆరోపించారు. 192 ఎకరాలు ఇవ్వడం చూస్తుంటే సదరు కంపెనీకి కూటమి ప్రభుత్వం, అధికారులు బినామీగా ఉన్నట్లు అనుమానం కలుగుతోందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ ఓ సంస్థకు, కంపెనీలకు భూములు ఇవ్వాలంటే గ్రామీణ ప్రాంతాల్లో నాలుగు రెట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు రెట్లు అధికంగా నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. అందుకు భిన్నంగా తాము ఎంత ఇస్తే అంతే తీసుకుని భూములు, గ్రామాలు ఖాళీ చేసి వెళ్లాలని బెదిరించారని రైతులు వాపోతున్నారు. ఈ కూటం ప్రభుత్వం అధికారు, పోలీసులను అడ్డుపెట్టుకొని ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారు. రైతులు అభీష్టానికి వ్యతిరేకంగా భూములు స్వాధీనం చేసుకునేందుకు పోలీసులను అడ్డం పెట్టుకొని రైతులు, ప్రజలను బెదించడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూపేష్, కారుమంచి, కారెన్న, సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఎస్ఎస్ బాష, ఏఐటీయూసీ రంగన్న, సీపీఐ శాఖ కార్యదర్శి సిద్ధలింగ, సంఘం తాలూకా కార్యదర్శి చావల గోపాల్, శివ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందవరం : గంగవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ప్రహ్లాద రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆదివారం గంగవరం గ్రామానికి చేరుకొని గత కొద్ది రోజులుగా క్యాన్సర్ వాదితో బాధపడుతూ ప్రస్తుతం కర్నూలు ఒమేగా హాస్పిటల్ చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన ప్రహ్లాద రెడ్డి విషయం తెలుసుకొని పరామర్శించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర వైసీపీ రైతు విభాగపు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బైటిగేరీ శివన్న, ఎంపీటీసీ విజయ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు సోమ శంకర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహులు, రాజారెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన వైసీపీ నాయకులు: మాజీ ఎమ్మెల్యే, పెద్దాయన ఎర్రకోట చెన్న కేశవ రెడ్డిని నందవర గ్రామ వైసీపీ నాయకులు కలిశారు. ఆదివారం గంగవరం గ్రామంలో ప్రహ్లాద్ద రెడ్డిని పరామర్శించి వస్తుండగా నందవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు చుక్క మల్లేష్, లింగమూర్తి, ఒంటెద్దు లక్ష్మన్నలు మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని కలసి శాలువా కప్పి బొకేతో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో ఈడిగ రామకృష్ణ, బుక్కిట్ల బసవ రాజు గౌడ్, ఎమ్మిగనూరు నరసింహులు ఉన్నారు.

రాంభట్ల వినాయకున్ని దర్శించుకున్న మాజీ ఎంపీ

విశాలాంధ్ర - కర్నూలు : వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని నగరంలోని రాంభట్ల దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని రాజ్యసభ మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ దర్శించుకున్నారు. వినాయకుని విగ్రహానికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఉత్సవ మండప నిర్వాహకులు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌ను శాలువా కప్పి సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం వినాయక విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నగరంలో కుల, మతాల కతీతంగా ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. కుల, మతాలకతీతంగా పండగలు చేసుకోవడం ద్వారా కర్నూలు నగరం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన వివరించారు.

ఉల్లి కిలో రూ.12 చొప్పున కొనుగోలు : జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-కర్నూలు : కర్నూలు మార్కెట్ యార్డును జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య సందర్శించి వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలించి కిలో రూ.12 చొప్పున మార్ఫెడ్ కొంటుందని రైతులకు తెలిపారు. ఆదివారం రాత్రి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య కర్నూలు మార్కెట్ యార్డును సందర్శించి అక్కడ వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలిం చారు. మారెళ్ళ గ్రామం,పెండేకల్లు రెవెన్యూ గ్రామం చెందిన రంగస్వామి 240 సంచులు, సంచి 50 కేజీల చొప్పున తీసుకుని వచ్చారు. గూడూరుకి చెందిన నాగరాజు 150 సంచులు 50 కేజీల చొప్పున మార్కెట్ యార్డులో అమ్మకానికి పెట్టారు. జాయింట్ కలెక్టర్ వీరిద్దరితో మాట్లాడుతూ కిలో రూ.12 క్వింటాలకు రూ.1200 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం తరఫున మార్ఫెడ్ ఉల్లిగడ్డలను కొంటుందని వారిద్దరికీ తెలియజేశారు. అందుకు వారిద్దరూ అంగీకరించారు. సంచుల్లో మెత్త బడిన ఉల్లిగడ్డలను తీసివేయా లని రైతులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశిస్తూ కర్నూలు, పత్తికొండలలో మూడు కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. రెవెన్యూ, హార్టికల్చర్, మార్కెట్ యార్డ్ తరఫున సిబ్బంది ఉండాలని వీరు రైతుల నుండి వచ్చిన ఉల్లిగడ్డలను పరిశీలించడం, గ్రేడింగ్ చేయడం, లోడింగ్ అన్‌లోడింగ్ కార్యక్రమాలు చూసుకోవాలన్నారు. మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, మార్ఫెడ్ డీడీ గద్వాల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం వచ్చిన 20 టన్నులు ఉల్లిగడ్డలను విశాఖపట్నం మార్కెట్కు రేపు ఉదయం తరలిస్తామని తెలిపారు. మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి, ఏడీ మార్కెటింగ్ నారాయణమూర్తి, మార్ఫెడ్ డీడీ గద్వాల్ రాజు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి, వడ్డీ నుంచి విముక్తి పొందండి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : ప్రజలు తమ ఆస్తి పన్నులు, కొళాయి చార్జీలు, వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ రుసుముల బకాయిలను సత్వరమే చెల్లించి, వడ్డీ నుండి విముక్తి పొందాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30లోగా చెల్లించే వారికి అపరాధ రుసుము నుండి మినహాయింపు లభిస్తుందని అన్నారు. ఆలస్యమైతే అపరాధ రుసుము వసూలు చేయడమే కాక, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. పన్నులను పురమిత్ర యాప్, సమీప సచివాలయాలు, ఆన్‌లైన్ సేవా కేంద్రాలు, లేదా నగరపాలక సంస్థ కార్యాలయంలో చెల్లించే సౌకర్యం ఉందని కమిషనర్ వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నగర అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని కమిషనర్ విశ్వనాథ్ పిలుపునిచ్చారు.

నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ : కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని, ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించే ఫిర్యాదులను స్వీకరిస్తామని వెల్లడించారు. కాలనీలలోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత వంటి స్థానిక సమస్యలను పౌరులు నేరుగా వివరించవచ్చని కమిషనర్ పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుకు నిర్దిష్ట గడువులు నిర్ణయించి పరిష్కారం చేపడతామని, ప్రజా సమస్యల పరిష్కారం, నగరాభివృద్ధి పట్ల అందరూ భాగస్వాములై, ఈ వేదికను సమర్థవంతంగా వినియోగించు కోవాలని కమిషనర్ పౌరులను కోరారు.

అనాధ మృత దేహానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: పోతి రవి (45) అనాధ శవం ఎమ్మిగనూరు ప్రభుత్వ జనరల్ హాస్పటల్‌లో పోస్ట్ మార్టం అనంతరం డా.కమలే గణేష్ పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, యు రాము డైరెక్టర్ సామాజిక సేవ కార్యకర్త, పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సింగనేటి నరసన్న అనాధ శవానికి ఎమ్మినూరు గోనెగండ్ల బైపాస్ బీసీ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రాలయం ఎస్సై శివాంజల్ తెలిపిన వివరాల మేరకు.. అనాధ మగ వ్యక్తి మంత్రాలయం శ్రీనివాస భవన్ హెూటల్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల మేరకు.. కర్ణాటక రాష్ట్రం, శివ మొగ్గకు చెందిన పోతి రవి నాలుగు రోజుల కిందట మంత్రాలయ రాఘవేంద్ర స్వామి దర్శనం నిమిత్తము వచ్చాడని, గుడి వద్ద తన బ్యాగ్ పోగా, మంత్రాలయంలో న్యూ శ్రీనివాస్ భవన్ హెూటల్లో రిసెప్షనిస్ట్‌గా పని చేసే వ్యక్తి దగ్గరికి వెళ్లి తన దగ్గర ఉన్న బ్యాగ్ పోయిందని, తనకు హెూటల్లో ఏదైనా పని ఇప్పించండని కోరగా, అతనిని పనిలో చేర్చుకున్నారు. గత నెల 29న న్యూ శ్రీనివాస భవన్ హెూటల్‌లోని బాత్ రూంలో ఉన్న వెంటిలేటర్ కిటికీకి తన పంచతో ఉరి వేసుకొని, వేలాడుతూ ఉండగా అదే హెూటల్‌లో క్లీనర్‌గా పని చేసే మల్లేశ్ చూశాడు. రెండు రోజుల తర్వాత కేసు విచారణ చేసి మృతి చెందిన వ్యక్తి సమాచారం తెలియకపోగా, ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న అనాధాశ్రమానికి సమాచారం ఇవ్వగా సభ్యులు, ఎం.అబ్రహం ఎమ్మినూరు టౌన్ అధ్యక్షులు, కె.సోమశేఖర్ మంత్రాలయం పోలీస్, మహానంది,వలి భాష తదితరులు పూలమాలలు వేసి అత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

కళాకారులకు ప్రోత్సాహం కల్పిస్తాం

విశాలాంధ్ర-కర్నూలు : రాయలసీమ అభివృద్ధి కోరుకున్న తాను రాయలసీమ కళాకారుల అభివృద్ధి కోసం అన్ని విధాల తోడ్పడుతానని మాజీ రాజ్యసభ సభ్యులు పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ అన్నారు. ఆదివారం రాత్రి ఏకపాత్ర పోటీల విజేతలకు జరిగిన సన్మాన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఇటీవల కళాకారులకు ఆదరణ తగ్గిపోతుందని ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా కళాకారులకు ప్రోత్సాహరిస్తామని ఏ అవసరం వచ్చినా టీజీవీ కళాక్షేత్రం ఆదుకుంటుందని తెలిపారు. 24 గంటల రికార్డు సృష్టించడం కళాక్షేత్రకు ఓ గౌరవం అన్నారు. పత్తి ఓబులయ్య స్వాగతం పలుకుతూ ఇది రాష్ట్ర రంగస్థలం చరిత్రలో మరచిపోలేని ఘట్టమన్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ వెంకటాచారి మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ శాఖలు ఉన్నాయని, 21 ఇతర దేశాల్లో తమ సంస్థ పనిచేస్తుందన్నారు. ఇప్పటివరకు వేయికి పైగా రికార్డులు నిర్వహించినప్పటికీ, ఈ రికార్డు పౌరాణిక నాటకానికి జీవం పోస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ కళాకారులకు వ్యాసరచన పోటీ విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలుగు భాషా దినోత్సవం మూడు రోజుల నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు పిపి గురుమూర్తి, పి.రాజారత్నం, కేవీ రమణ, కదిరి రమేష్, జీవీ శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల లక్ష్మన్నతో పాటు కార్యదర్శి యాగంటి ఈశ్వరప్ప, కోశాధికారి కె.రామస్వామి, ఉపాధ్యక్షులు దాచెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేత్ర దానం చేసి, వెలుగులు నింపండి

విశాలాంధ్ర - కర్నూలు: నేత్ర దానం చేసి, అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ కోరారు. ఆదివారం నగరంలోని బుధవారపేటలోని సుశీల నేత్రాలయ, మెటర్నిటీ హాస్పిటల్‌ను ఆయన సందర్శించారు. నేత్రదానం అవశ్యకతపై ప్రచురించిన కరపత్రాలను, నేత్ర ధానం ప్రతిజ్ఞా ఫారములను ఆయన విడుదల చేశారు. అందరూ నేత్ర దానానికి ప్రతిజ్ఞ చేసి దృష్టిలేని అభాగ్యుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. రాబోయే రోజులలో నేత్ర ధానంపై సుశీల నేత్రాలయ హాస్పిటల్ యాజమాన్యంతో యువతకు, ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

మౌలానా అబ్దుల్ మజీద్‌కు సన్మానం..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ఆలిండియా మిల్లి కౌన్సిల్ ఆధ్వర్యంలో మౌలానా అబ్దుల్ మజీద్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ గవర్నర్ అబ్దుల్ మజీద్ కు నంద్యాలలోని మిల్లి కౌన్సిల్ కార్యాలయంలో మిల్లి కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు జిఎం గౌస్ అధ్యక్షతన ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఉస్మాన్ భాష, సభ్యులు మాభాష, పఠాన్ షఫీఉల్లా ఖాన్, జిఎం వసీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రధాని మోడీ ఓటు చోరీతో గెలిచి గద్దెనెక్కారని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశాన్ని దేశవ్యాప్తంగా చర్చకు తీసుకురావడం జరిగిందన్నారు. మైనార్టీలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

గణేష్ నిమజ్జనంలో భక్తులకు ప్రసాద వితరణ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: పట్టణంలోని గాంధీచౌక్ నందు గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. భవనాసి వెంకట సుబ్బయ్య శెట్టి, వెంకమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో భవనాసి జువెలర్స్ ఆధ్వర్యంలో భవనాసి జ్యువెలర్స్ యజమాని భవనాసి నాగ మహేష్ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా గణేష్ నిమజ్జనం సందర్భంగా భవనాసి జ్యువెలర్స్ షాపు ఎదుట భవనాసి నాగమహేష్, వారి సోదరులు భవనాసి వాసు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరగడం అభినందనీయమని, ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి ఉండాలని కోరారు. భవనాశి నాగ మహేష్ మాట్లాడుతూ ప్రతి ఏటా భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ కేంద్ర మహెూత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.రామకృష్ణా రెడ్డి, వినయ్, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం



విశాలాంధ్ర - ఆదోని: గణేష్ నిమజ్జనం ఆదోనిలో అంగరంగ వైభవంగా ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. మండల పరిధిలోని చిన్నారి వారం ఎల్ఎల్సి కాల్వ వద్ద నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఏర్పాట్లను చేశారు. నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ బీటీ నాయుడు వినాయక నిమజ్జనంలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదోనిలో ఐదు రోజుల తర్వాత వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ పట్టణంలో అన్ని ప్రాంతా ల్లో పర్యటించి నిమజ్జన ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేకంగా దృష్టి సారించారు. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని పట్టణంలోని యువత డీజేల ముందు ప్రత్యేక గీతాలకు నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య నిమజ్జనాన్ని ఘనంగా జరుపుకున్నారు. నిమజ్జనంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, జనసేన మల్లప్ప, ఎమ్మెల్సీ మధుసూదన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోం : వైసీపీ

విశాలాంధ్ర -ఆలూరు : పవర్ గ్రిడ్ కంపెనీల పేరుతో రైతుల సాగు భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోమని, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో పవర్ గ్రిడ్‌కు పొలాలు ఇచ్చేది లేదంటూ రైతుల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై చేపట్టిన నిరసనకు వారు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సారవంతమైన పంటలు పండే భూములను బలవంతంగా అధికార్లు లాక్కునే కుట్ర పన్నుతున్నారన్నారు. పవర్ గ్రిడ్ ఏర్పాటు వల్ల హుళ్ళేబీడు, మనేకుర్తి, కమ్మర చేడు, వరకు భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. భూములు కోల్పోతే రైతులు జీవించడం ఎలా అని ప్రశ్నించారు. గ్రామంలో సాగుకు ఉపయోగం లేని భూముల్లో పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార్లు కూడా ఈ విషయంలో రైతులను బెదిరింపులకు పాల్పడుతూ బలవంతం చేస్తే సహించబోమన్నారు. రైతులకు మా వైసీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. నిరసన కార్యక్రమంలో ఎంపీపీ రంగమ్మ, వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జున, వైసిపి సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, భాస్కర్, గుర్రం హరి, వీరేష్, వరుణ్, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్లన్నీ గుంతులు, వాహనాలు గంతులు

అధ్వానంగా ఆలూరు, పెద్ద హెూతూరు రహదారి
రోడ్డునపడ్డ కూటమి ప్రభుత్వ బండారం
కాస్త వర్షానికే రాళ్లు తేలడంతో ముందుకు సాగని ప్రయాణం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆలూరు : చంద్రబాబు ప్రభుత్వ బండారం రోడ్డున వడిందని, సంక్రాంతికి నాటికి గుంతలులేని రోడ్లుగా మారుస్తామన్న సీఎం చంద్రబాబు మాటలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయినావని, నాలుగు నెలల్లో మళ్లీ సంక్రాంతి వస్తుందని నియోజవర్గంలో రోడ్ల దుస్థితి మాత్రం మారలేదు. అధికారంలోకి వస్తే రాష్ట్రంలో రోడ్లపై అసలు గుంతలు లేకుండా చేస్తామన్న ఎన్నికల హామీని రోడ్డుపాలు చేశారు అన్ని వైసీపీ ఎమ్మెల్యే బుసినే వీరపాక్షి మండిపడ్డారు. ఆదివారం ఆలూరు, పెద్దహెూత్తూరు రోడ్డును పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి పార్టీల నేతలు ప్రధానంగా రోడ్లపై టార్గెట్ చేసి ప్రచారం నిర్వహించారు. రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ఎంత ఖర్చు అయినా సరే రహదారులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని గొప్పలు చెప్పారని, తీరా అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ఏ రోడ్డు చూసినా ఏమున్నది అన్నట్లు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. నియోజక వర్గంలో రోడ్ల పరిస్థితిపై విస్తృత స్థాయిలో పరిశీలించానని, ఏ రోడ్డు చూసినా గుంతల మయంగా కనిపి స్తుందని. ఏ గ్రామానికి వెళ్లిన అడుగడుగునా గుంతలు. కోసుకుపోయిన రోడ్లు, దర్శనమిస్తున్నావన్నారు. కాస్త వర్షానికే కొట్టుకుపోయిన రోడ్లు, రాళ్లు తేలిన రోడ్లు. నియోజవర్గం అంతటా ఇవే దృశ్యాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయన్నారు. ఇప్పటికైనా కూటమీ ప్రభుత్వం కళ్ళు తెరిచి రోడ్లు బాగు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి కుటుంబం ప్రజాసేవకే అంకితం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: టీడీపీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నగరపాలక సంస్థ 36వ వార్డు టీడీపీ ఇంచార్జ్ రెడ్డి గారి లోకేశ్వర్ రెడ్డి, అమీలియా హాస్పిటల్ సంయు క్తంగా ఆదివారం పెద్దపాడులో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. టీడీపీ యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి పాల్గొని, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గౌర వెంకట్ రెడ్డి కుటుంబ అంటేనే ప్రజాసేవే గుర్తుకొ స్తుందన్నారు. సాధారణంగా పుట్టినరోజు వేడుకలు అంటేనే బాన సంచ కాల్చి హంగామా చేస్తుంటారని, రెడ్డి గారి లోకేశ్వర్ రెడ్డి అందుకు భిన్నంగా పెదపాడు గ్రామంలో పేదల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఇక్కడ నయం కానీ దీర్ఘకాలిక వ్యాధులను అమీలియా హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు చేయించేలా కృషి చేస్తామన్నారు. స్థానిక సమస్యలు, యువత ఉపాధి కోసం గ్రామంలోని టీడిపి నాయకులను సంప్రదించాలన్నారు. ఎమ్మెల్యే గౌరి చరిత రెడ్డి పెద్దపాడు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్ట సారించారన్నారు. అనంతరం గౌరు వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన కేకును గౌరు జనార్దన్ రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరు నొకరు కేకు తినిపించుకుంటూ గౌరు వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కంటి, గుండె జబ్బులు, గర్భిణీ స్త్రీలు, హెర్నియా, చెవి, ముక్కు గొంతు, తదితర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్యులు పరీక్షలు చేసి అవసరమైన సలహాలు, మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో రెడ్డి గారి తిరుమలేశ్వర్ రెడ్డి, శేఖర్, లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

కన్నుల పండుగ్గా గణనాథుడి మహా నిమజ్జనోత్సవం

విశాలాంధ్ర - నందికొట్కూరు: గణనాథుడి మహా నిమజ్జనోత్సవం శోభాయాత్ర కనులపండువగా సాగింది. నందికొట్కూరు పట్టణంలోని గణపతులను గంగమ్మ ఒడికి చేర్చుతున్నారు. విఘ్నేశ్వరుని మహా శోభాయాత్రలో భక్తజనం కోలాహలం మిన్నంటుతోంది. బారులు తీరిన పార్వతీతనయ ప్రతిమలను చూసి నందికొట్కూరు పట్టణవాసులు మంత్రముగ్ధులయ్యారు. అడుగడుగునా.. ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. సాంస్కృతిక నృత్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య విఘ్ననాయకులికి ఘనంగా వీడ్కోలు పలికి గంగమ్మ ఒడిలో అయితే సాగనంపారు. నందికొట్కూరు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం పోలీస్ బందోబస్తు పరిరక్షణలో గణేష్ నిమజ్జన కార్యక్రమం విజయవంతం అయింది ఆదివారం ఐదో రోజు నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరులో కోట వీధి లో భాను ప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అమర్నాథ్, రాజశేఖర్, పేపర్ వినాయకుడు, ఇందులో చంద్రశేఖర్ రెడ్డి లడ్డు వేలం పాటలో రూ.66,300 పలికినది. అదేవిధంగా సప్తగిరి షరాఫ్ బజార్లో బంగారు షాప్ ఆవరణలో బొజ్జ గణపయ్యను భక్తులు దర్శించుకున్నారు. నందికొట్కూరు పట్టణంలోని నాగమయ్య కట్ట గణేష్ లడ్డు వేలం పాటలో చాకలి తిరుపాల్ రూ.1,02,000 దక్కించుకున్నారు. ఇందులో విస్టార్ యూత్ విద్యాసాగర్ పి.సతీష్ రెడ్డి, పి. కిరణ్ కుమార్ రెడ్డి, డి.రవి వర్మ, లక్ష్మీనారాయణ వెంకటేష్ సాయి వసంత్, తదితరులు పాల్గొన్నారు. పటేల్ సెంటర్లో నిర్వహిస్తున్న గణేశునికి స్వాగతం శోభాయాత్ర కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. ఉత్సవ కమిటీ సభ్యులు, వినాయకుని భక్తులు, కళాకారులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం నియోజకవర్గ స్థాయి స్త్రీ శక్తి కార్యక్రమం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ఆర్ఆర్ పంక్షన్ హాల్ నందు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి స్త్రీ శక్తి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా టీడీపీ వ్యవస్థాపకులు తెలుగు జాతి ముద్దుబిడ్డ దివంగత నేత నందమూరి తారక రామారావు చిత్రపటానికి, శ్రీశైలం నియోజకవర్గం ముద్దుబిడ్డ దివంగత నేత బుడ్డా వెంగళ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించడం జరిగింది. అనంతరం మెగా డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన మహిళా మణులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకంతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు స్త్రీ మూర్తులు సంతోషంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంతో ఉంటుందని కూటమి ప్రభుత్వం స్థాపించిన ఈ సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా ప్రజలకు లబ్ధి చేకూర్తున్నాయని అధికారంలోకి వచ్చి ఏడాదిలోనే ప్రజల మన్ననలు పొందిన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కూటమి ప్రభుత్వం ముందుకు సాగడానికి మా మహిళా సోదరీమణులు పెద్ద పీఠం వేశారని అందుకు బాధ్యతగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన మహిళలా ఫ్రీ బస్ పథకాన్ని మన అక్కచెల్లెళ్లలకి అందుబాటులోకి తీసుకురావడం చాలా గొప్ప విషయమని, ఆతిత్వంలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఒక్క అవకాశం ఇస్తే ప్రజలకు మేమేంటో చూపించుకుంటామని రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని, గడిచిన ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా రాష్ట్రానికి రాజధాని అనేది లేకుండా చేశారన్నారు. ప్రజలు ఇకనైనా కళ్ళు తెరిచి అటువంటి మోసపు రాజకీయ నాయకులను నమ్మకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వములో మెగా డీఎస్సీ లో ఉద్యోగాలు సాధించిన మహిళలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శాలువా వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు మోమిన్ షబానా, జనసేన వీర మహిళలు, ఎక్స్ ఎంపీపీ లు చాంద్రా సీత మహాలక్ష్మమ్మ, అన్నవరపు సీతమ్మ, వెంకటాపురం సర్పంచ్ గంగాదేవి, టిడిపి మహిళ నాయకురాలు వెంకట లక్ష్మమ్మ, సరోజమ్మ, లక్ష్మీదేవి,శశికళ రెడ్డి, ముంతాజ్ బేగం, ఉమాదేవి, శిరీష పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు సహకరించిన మంత్రి బీసీ, అధికారులకు ధన్యవాదాలు

విశాలాంధ్ర - బనగానపల్లె: గణేష్ ఉత్సవాలకు సహకరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సతీమణి బీసీ ఇందిరా రెడ్డి, కూటమి ప్రభుత్వానికి, టిడిపి ప్రభుత్వానికి పట్టణ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, మంజునాథ్ రెడ్డి, ఎమ్మార్వో తాహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో రాధిక అధికారులకు ధన్యవాదాలు తెలిపిన కేంద్ర గణేష్ మహోత్సవ గౌరవ అధ్యక్షుడు టంగుటూరి సీనయ్య, మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పట్టణంలో 58 మట్టి వినాయకుని విగ్రహాలు మండపాల్లో నెలకొల్పి పూర్తిగా వందశాతం మట్టి విగ్రహాలు నెలకొల్పేందుకు సహకరించిన మండపాల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. బీసీ ఇందిరారెడ్డి పట్టణంలో ప్లాస్టిక్ నిర్మూలించడంలో ఎంతో కృషి చేశారని, పట్టణంలో ఆమె ఆలోచనలో భాగంగా మట్టి విగ్రహాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే సంవత్సరం గ్రామాల్లో సైతం మట్టి విగ్రహాలు నెలకొల్పేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నాగరాజు, నాగేష్, లాయర్ నాగేంద్ర, ఉపాధ్యాయుడు ప్రతాప్ ప్రతాప్, భాస్కర్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి వెంకటసుబ్బయ్య, హిందూ సోదరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలోని వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: జిల్లా పోలీస్ కార్యాలయంలో గత ఐదు రోజులుగా పూజలందుకున్న రక్షణ వినాయకుడిని సాంప్రదాయ పద్ధతిలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పూజలు చేసిన విఘ్నేశ్వరుడిని నిమజ్జనం చేసేందుకు మంగళ వాయిద్యాలతో అత్యంత వైభవంగా పోలీసు సిబ్బంది ఆనందోత్సవాలతో ఊరేగింపుగా నంద్యాల చెరువుకట్ట వద్ద గల వినాయక ఘాట్ వద్దకు చేరుకున్నారు. వినాయక ఘాట్ వద్ద జిల్లా ఎస్పీ దంపతుల పూజల అనంతరం సాంప్రదాయ పద్ధతిలో నిమజ్జన కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దంపతులతో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా, మోహన్ రెడ్డి, సూర్యమౌళి, కంబగిరి రాముడు, రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ సురేష్ బాబు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణాల్లో ఆదివారం గణేష్ నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వాడవాడలా ప్రతిష్టించిన గణనాధుని విగ్రహాలను భక్తులు డప్పు వాయిద్యాల మధ్య కోలాహలంతో వీడుకోలు పలికారు. అనేక మండపాల వద్ద గణేష్ లడ్డు వేలంపాట నిర్వహించారు. సీతారాం నగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూను వేలం వేగా అత్యధికంగా రూ.2,83,516 రూపాయలకు శివకాశి ఫంక్షన్ హాల్ అధినేత దక్కించుకున్నారు. నాగుల కట్ట సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద లడ్డు వేలం పాట పోటాపోటీగా జరిగింది. అనంతరం గణనాథులను పట్టణంలో ఊరేగింపుగా తీసుకెళ్లి కోవెలకుంట్ల పట్టణ శివారులోని కుందూ నది వద్ద ఏర్పాటుచేసిన గణేష్ ఘాట్ వద్ద గణనాధులను నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ హనుమంత్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్సై మల్లికార్జున్ రెడ్డి పోలీసు సిబ్బందితో ప్రతిష్ట చర్యలు చేపట్టారు. గణేష్ నిమజ్జనం ఘాట్ వద్ద తాసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్ నాయుడులు నిమజ్జన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రాత్రి పొద్దు పోయేంత వరకు గణేష్ నిమజ్జన కార్యక్రమం కొనసాగింది.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

విశాలాంధ్ర - వెలు గోడు: పట్టణంలో గణేష్ నిమజ్జనం రోజు చిన్న సమస్య ఏర్పడి, ప్రస్తుతం ప్రశాంతంగా ఉందని, ఎవరైనా రెచ్చగొట్టే వాక్యాలు సోషల్ మీడియా లో చేసిన, అసత్య ప్రచారాలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రెండు మతాల మధ్య వచ్చిన చిన్న వివాదాన్ని కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ సమస్య ను సామరస్యంగా పరిష్కరించి ఏ మతాన్ని కించపరచకుండా, అగౌరవపరచకుండా, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా నిమజ్జనం జరిగేలా చూశారన్నారు. కొంతమంది ఉద్దేశ్య పూర్వకంగా లేనిపోని అపోహలు సృష్టించి, సమస్యలు వచ్చే విదంగా ప్రయత్నాలు చేస్తున్నారని, అట్లా ఎవరైనా చేస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నందవరం : గంగవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు ప్రహ్లాద రెడ్డిని మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆదివారం గంగవరం గ్రామానికి చేరుకొని గత కొద్ది రోజులుగా క్యాన్సర్ వాదితో బాధపడుతూ ప్రస్తుతం కర్నూలు ఒమేగా హాస్పిటల్ చికిత్స పొంది తిరిగి ఇంటికి వచ్చిన ప్రహ్లాద రెడ్డి విషయం తెలుసుకొని పరామర్శించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర వైసీపీ రైతు విభాగపు అధికార ప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బైటిగేరీ శివన్న, ఎంపీటీసీ విజయ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు సోమ శంకర్ రెడ్డి, వెంకట్రామి రెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహులు, రాజారెడ్డి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన వైసీపీ నాయకులు: మాజీ ఎమ్మెల్యే, పెద్దాయన ఎర్రకోట చెన్న కేశవ రెడ్డిని నందవర గ్రామ వైసీపీ నాయ కులు కలిశారు. ఆదివారం గంగవరం గ్రామంలో ప్రహ్లాద రెడ్డిని పరా మర్శించి వస్తుండగా నందవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు చుక్క మల్లేష్, లింగమూర్తి, ఒంటెద్దు లక్ష్మన్నలు మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిని కలసి శాలువా కప్పి బొకేతో సన్మా నించారు. మాజీ ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో ఈడిగ రామకృష్ణ, బుక్కిట్ల బసవ రాజు గౌడ్, ఎమ్మిగనూరు నరసింహులు ఉన్నారు.

నంద్యాల మీదుగా తిరుపతికి వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల రైల్వే స్టేషన్ మీదుగా తిరుపతి పుణ్యక్షేత్రానికి తెలంగాణ రాష్ట్రం చర్లపల్లి నుంచి తిరుపతి, మళ్ళీ తిరుపతి నుండి చర్లపల్లికి స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలు సెప్టెంబర్ 9న ప్రారంభమౌతుందని ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదివారం తెలిపారు. తన అభ్యర్థన మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణికుల రద్దీ కారణంగా వారంతపు చర్లపల్లి, తిరుపతి, చర్లపల్లి స్పెషల్ ఎక్స్ప్రెస్ సెప్టెంబర్ నెల 9 నుండి నవంబర్ 25 వరకు రైలు నెంబర్ 07013 ప్రతి మంగళవారం చర్లపల్లిలో రాత్రి 9:10 గంటలకు బయలుదేరి నల్గొండ, పిడుగురాళ్ల, మార్కాపురం, గిద్దలూరు మీదుగా నంద్యాలకు బుధవారం ఉదయం 5:30 గంటలకు వచ్చి, మళ్ళీ 5:35 గంటలకు తిరుపతికి కోవెలకంట్ల మీదుగా వెళుతుందని, రైలు నెంబర్ 07014 మళ్ళీ తిరుపతిలో ప్రతి బుధవారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 10:25 గంటలకు చేరుకొని చర్లపల్లికి బయలదేరి గురువారం ఉదయం 8:00 గంటలకు చేరుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలలో మొత్తం 12 ట్రిప్పులు ఈ ప్రత్యేక వారాంతపు రైళ్లు తిరుగు తాయని, ప్రయాణికులు స్పెషల్ ఎక్స్ప్రెస్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నలుగురిపై కేసు నమోదు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని మతనంతపురం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్ బాబు ఆదివారం తెలిపారు. గత నెల 29వ తేదీన అదే గ్రామానికి చెందిన సందే గణేష్‌పై అదే గ్రామానికి చెందిన నగరి రమేష్, రాకేష్, శ్రీనాథ్, చిన్న కంబగిరి రాముడులు కట్టెలు రాళ్లతో దాడి చేసి గాయ పరిచారన్నారు. పాత కక్షలను మనసులో పెట్టుకొని గణేష్‌పై వారు దాడి చేశారన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కేంద్ర గణేష్ మహోత్సవ సమితి ఆధ్వర్యంలో అల్పాహారం

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణ, మండల కేంద్ర గణేష్ మహోత్సవ సమితి ఆధ్వర్యంలో కేంద్ర గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారులు టంగుటూరి శీనయ్య, మండల అధ్యక్షులు మల్లారెడ్డి, నాగరాజు తదితరులు కలిసి భక్తులకు పెట్రోల్ బంక్ కూడలి నందు అల్పాహారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని బనగానపల్లె అర్బన్ రూరల్ సీఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ టంగుటూరి శీనయ్య ప్రారంభించారు. గతేడాదిలాగే భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా స్టీల్ గ్లాసులు వాడి ఆదర్శంగా గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు నిలిచారు. మంచినీరు సౌకర్యంతో పాటు భక్తులకు అనువైన విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. కూరగాయల శేఖర్, కోడి నాగేష్, ప్రతాప్, భాస్కర్ రెడ్డి, నాగేంద్ర, తలారి హరి, శరత్ కుమార్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

నిమజ్జనం సందర్భంగా మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలో గణేష్ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా పట్టణంలోని పెట్రోల్ బంక్ కూడలి నందు పలుకూరు పిహెచ్సి డాక్టర్ మధు మౌనిక ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో ఎంపిహెచ్ ఈ ఓ రెహమాన్ ఏఎన్ఎంలు పద్మావతి, పక్కృబి, ఆశాలు రామలక్ష్మి, కనకదుర్గ, మరి యా, మద్దిలేటిమ్మ, కులాయమ్మ, గౌసియా, రత్నమ్మ పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - పాముల పాడు : మండలంలోని కృష్ణ రావు పేట నుండి మిట్ట కందల వరకు కోట్ల రూపాయల తో వేసిన బీటీ రోడ్డు వేసి, సంవత్సరం గడవకముందే శిథిలావస్థకు చేరుకుందని కాంట్రాక్టర్ నాణ్యతలేని రోడ్డు వేసి కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలతో దండుకున్నాడని, తక్షణమే క్వాలిటి కంట్రోల్ దాడులు నిర్వహించి కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కాంట్రాక్టును రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు మండల కార్యదర్శి సుధాకర్‌లు ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గత వైసిపి హాయంలో కృష్ణరావుపేట నుండి మిట్ట కందాల వరకు కోట్ల రూపాయలకు టెండర్ వేసిన కాంట్రాక్టర్ తూతూ మంత్రంగా ఒక్క నెలలోనే తొమ్మిది కిలోమీటర్లు రోడ్డు వేశాడని నాణ్యతలేని రోడ్లపై అప్పుడే కాంట్రాక్టర్ ను సీపీఐ గా ప్రశ్నించడం జరిగిందని, ఇప్పుడు ఆ రోడ్డు పనికిరాని రోడ్డుగా మారిందని ప్రభుత్వ నిధులు వృధా అయ్యాయని, ఇలాంటి కాంట్రాక్టర్ల వల్ల ప్రజలకు నష్టం తప్ప లాభం లేదన్నారు. ఇప్పుడు ఆ రోడ్డుపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రశ్నిస్తే నేషనల్ హైవే కాంట్రాక్టర్ పేరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నాడని క్వాలిటి కంట్రోల్ అధికారులు నిద్రపోతున్నారా అని వారు ప్రశ్నించారు. తక్షణమే కోట్ల రూపాయలు నిధులు వృధా చేసిన కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదుచేసి తన కాంట్రాక్ట్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అవసరమైతే లోక యుక్తల ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నో ప్రమాదాలకు నిలయంగా గుంతలమయంతో వర్షపు నీరు నిలిచి బురదమయంతో ఈ రోడ్డు మారిందనీ పంట పొలాలకు పైపులైన్లు కూడా రోడ్డుకి ఇరువైపులా వేయకపోవడంతో పంటలు వర్షంతో దెబ్బతిన్నాయని వారన్నారు. పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే పరిశీలించి, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఆర్ అండ్ బీ మినిస్టర్‌కు అధికారులపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర - ఆదోని: గణేష్ నిమజ్జనం ఆదోనిలో అంగరంగ వైభవంగా ఆదివారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. మండల పరిధిలోని చిన్నారి వారం ఎల్ఎల్సి కాల్వ వద్ద నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఏర్పాట్లను చేశారు. నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ బీటీ నాయుడు వినాయక నిమజ్జనంలో పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు 1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదోనిలో ఐదు రోజుల తర్వాత వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ పట్టణంలో అన్ని ప్రాంతా ల్లో పర్య టించి నిమజ్జన ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేకంగా దృష్టి సారించారు. వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని పట్టణంలోని యువత డీజేల ముందు ప్రత్యేక గీతాలకు నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య నిమజ్జనాన్ని ఘనంగా జరుపుకున్నారు. నిమజ్జనంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, జనసేన మల్లప్ప, ఎమ్మెల్సీ మధుసూదన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోం : వైసీపీ

విశాలాంధ్ర -ఆలూరు : పవర్ గ్రిడ్ కంపెనీల పేరుతో రైతుల సాగు భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోమని, ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో పవర్ గ్రిడ్‌కు పొలాలు ఇచ్చేది లేదంటూ రైతుల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై చేపట్టిన నిరసనకు వారు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సారవంతమైన పంటలు పండే భూములను బలవంతంగా అధికార్లు లాక్కునే కుట్ర పన్నుతున్నారన్నారు. పవర్ గ్రిడ్ ఏర్పాటు వల్ల హుళ్ళేబీడు, మనేకుర్తి, కమ్మర చేడు, వరకు భూములు కోల్పోవాల్సి వస్తుందన్నారు. భూములు కోల్పోతే రైతులు జీవించడం ఎలా అని ప్రశ్నించారు. గ్రామంలో సాగుకు ఉపయోగం లేని భూముల్లో పవర్ గ్రిడ్ ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార్లు కూడా ఈ విషయంలో రైతులను బెదిరింపులకు పాల్పడుతూ బలవంతం చేస్తే సహించబోమన్నారు. రైతులకు మా వైసీపీ పార్టీ అండగా ఉంటుందన్నారు. నిరసన కార్యక్రమంలో ఎంపీపీ రంగమ్మ, వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జున, వైసిపి సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, భాస్కర్, గుర్రం హరి, వీరేష్, వరుణ్, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్లన్నీ గుంతులు, వాహనాలు గంతులు

అధ్వానంగా ఆలూరు, పెద్ద హెూతూరు రహదారి
రోడ్డునపడ్డ కూటమి ప్రభుత్వ బండారం
కాస్త వర్షానికే రాళ్లు తేలడంతో ముందుకు సాగని ప్రయాణం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆలూరు : చంద్రబాబు ప్రభుత్వ బండారం రోడ్డున పడిందని, సంక్రాంతికి నాటికి గుంతలులేని రోడ్లుగా మారుస్తామన్న సీఎం చంద్రబాబు మాటలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయినావని, నాలుగు నెలల్లో మళ్లీ సంక్రాంతి వస్తుందని నియోజవర్గంలో రోడ్ల దుస్థితి మాత్రం మారలేదు. అధికారంలోకి వస్తే రాష్ట్రంలో రోడ్లపై అసలు గుంతలు లేకుండా చేస్తామన్న ఎన్నికల హామీని రోడ్డుపాలు చేశారు అన్ని వైసీపీ ఎమ్మెల్యే బుసినే వీరపాక్షి మండిపడ్డారు. ఆదివారం ఆలూరు, పెద్దహెూత్తూరు రోడ్డును పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి పార్టీల నేతలు ప్రధానంగా రోడ్లపై టార్గెట్ చేసి ప్రచారం నిర్వహించారు. రహదారులు బాగుంటేనే అభివృద్ధి సాధ్యమని, ఎంత ఖర్చు అయినా సరే రహదారులకు ప్రధమ ప్రాధాన్యం ఇస్తామని గొప్పలు చెప్పారని, తీరా అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా ఏ రోడ్డు చూసినా ఏమున్నది అన్నట్లు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. నియోజక వర్గంలో రోడ్ల పరిస్థితిపై విస్తృత స్థాయిలో పరిశీలించానని, ఏ రోడ్డు చూసినా గుంతల మయంగా కనిపి స్తుందని. ఏ గ్రామానికి వెళ్లిన అడుగడుగునా గుంతలు. కోసుకు పోయిన రోడ్లు, దర్శనమిస్తున్నావన్నారు. కాస్త వర్షానికే కొట్టుకుపోయిన రోడ్లు, రాళ్ల తేలిన రోడ్లు. నియోజవర్గం అంతటా ఇవే దృశ్యాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయన్నారు. ఇప్పటికైనా కూటమీ ప్రభుత్వం కళ్ళు తెరిచి రోడ్లు బాగు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి కుటుంబం ప్రజాసేవకే అంకితం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: టీడీపీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నగరపాలక సంస్థ 36వ వార్డు టీడీపీ ఇంచార్జ్ రెడ్డి గారి లోకేశ్వర్ రెడ్డి, అమీలియా హాస్పిటల్ సంయు క్తంగా ఆదివారం పెద్దపాడులో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. టీడీపీ యువ నాయకుడు గౌరు జనార్దన్ రెడ్డి పాల్గొని, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గౌర వెంకట్ రెడ్డి కుటుంబ అంటేనే ప్రజాసేవే గుర్తుకొ స్తుందన్నారు. సాధారణంగా పుట్టినరోజు వేడుకలు అంటేనే బాన సంచ కాల్చి హంగామా చేస్తుంటారని, రెడ్డి గారి లోకేశ్వర్ రెడ్డి అందుకు భిన్నంగా పెదపాడు గ్రామంలో పేదల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఇక్కడ నయం కానీ దీర్ఘకాలిక వ్యాధులను అమీలియా హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు చేయించేలా కృషి చేస్తామన్నారు. స్థానిక సమస్యలు, యువత ఉపాధి కోసం గ్రామంలోని టిడిపి నాయకులను సంప్రదించాలన్నారు. ఎమ్మెల్యే గౌరి చరిత రెడ్డి పెద్దపాడు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అనంతరం గౌరు వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన కేకును గౌరు జనార్దన్ రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరు నొకరు కేకు తినిపించుకుంటూ గౌరు వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కంటి, గుండె జబ్బులు, గర్భిణీ స్త్రీలు, హెర్నియా, చెవి, ముక్కు, గొంతు, తదితర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్యులు పరీక్షలు చేసి అవసరమైన సలహాలు, మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో రెడ్డి గారి తిరుమలేశ్వర్ రెడ్డి, శేఖర్, లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.